నవభూమి

జిల్లా అనుబంధం



09 డిసెంబర్,2024 సోమవారం | పేజీలు:5

www.epaper.navabhoomi.in


### విద్యారంగానికి పెద్దపీట వేసిన

# మాజీ సీఎం జగన్

- విద్యారంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- కూటమి ప్రభుత్వంలో ఫీజు రియంబర్స్మెంట్ అందక
- విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు
- వైసిపి నెల్లూరు నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వతరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు,డిసెంబర్ 8,(నవభూమి)::**గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో విద్యారంగానికి మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద వేశారని, విద్యారంగానికి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.నెల్లూరు నగరంలోని రాంజీ నగర్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం కార్యాలయంలో నగర నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగులన్ని కూటమి ప్రభుత్వ పొలిటికల్ స్టంట్స్ గా మారాయని విమర్శించారు. రాయచోటిలో ఉపాధ్యాయుడిపై విద్యార్థులు దాడి చేసి చంపడం దురదృష్టకరమని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.కూటమి ప్రభుత్వం నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగ్ లు రాజకీయ సమావేశాలకు వేదికగా మారాయి అన్నారు.కూటమి ప్రభుత్వం విడుదల చేసిన గైడ్ లైన్స్ ప్రకారం ఎక్కడా పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగ్ లు జరగలేదన్నారు.సింగిల్ టీచర్ ఉన్న పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ కమిటీ మీటింగ్ లు ఏ విధంగా నిర్వహించాలో ప్రభుత్వమే చెప్పాలని ప్రశ్నించారు.నాడు నేడు,అమ్మ ఒడి, విద్యా దీవెన వసతి దీవెన,మిడ్ డే మీల్స్,టోఫెల్ శిక్షణ,ఐఎఫ్ పి ప్యానల్ బోర్డ్స్,బైజుస్ టాబ్స్, సీబీఎస్ఈ సిలబస్ మొదలకు పథకాలతో గత ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థలో మెరుగైన సంస్కరణలు తీసుకొని వచ్చారని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటినీ పక్కన పెట్టిందన్నారు.కనీసం నాడు- నేడు పనులలో అదనపు తరగతి భవనాల కోసం వచ్చిన తలుపులు కిటికీలు కూడా పాఠశాలలకు బిగించు కోలేని పరిస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు.కూటమి ప్రభుత్వ పాలనను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.ఈరోజు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదలకాక కళాశాలలో విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.అదే జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న 2 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేశారని గుర్తు చేశారు.వైసీపీ ప్రభుత్వం వస్తూనే ఉద్యోగులకు చెప్పిన విధంగా జగన్మోహన్ రెడ్డి ఐఆర్ ప్రకటించారని తెలిపారు.ఈరోజు కూటమి ప్రభుత్వ పాలనలో ఫీజు రీయింబర్స్మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గతంలో అమ్మఒడి ద్వారా ఇస్తున్న 15 వేల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇంట్లో చదువుతున్న ప్రతి బిడ్డకు తల్లికి వందనం పేరుతో 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి.. ప్రజలను నిలువునా ముంచారని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.ఈరోజు ఉద్యోగస్తులు పరిస్థితి కూడా దారుణంగా ఉందని.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఐ ఆర్,డిఏలు క్లియర్ చేస్తామని.. చెప్పి ఈరోజు ఉద్యోగస్తులకు మొండి చేయ్యి చూపారని విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం జిపిఎస్ పెన్షన్ స్కీమ్ తీసుకుని వస్తే.. కూటమి ప్రభుత్వం అంతకంటే మెరుగ్గా పెన్షన్ ఇస్తామని చెప్పి.. ఈరోజు దానిపై నోరు మెదపడం లేదన్నారు.అలాగే వైసిపి ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులరైజ్ చేసేందుకు 90 శాతం. కార్యచరణ పూర్తి చేస్తే.. కూటమి ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్ళు తెరిచి.. విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు అమలు చేయాలని.. అలాగే ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో కూటమి ప్రభుత్వానికి పరాభం తప్పదని హెచ్చరించారు.

## వాల్మీకిబోయ సామాజికవర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి





### యునాని ఉచిత మెడికల్ క్యాంప్

# విజయవంతం

- మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్
- మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి:** మాజీ సైనికుల ఏర్పాటు చేసిన యునాని ఉచిత మెడికల్ క్యాంప్ ను దిగ్విజయం చేసిన బాపట్ల ప్రజలకు మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపట్ల పట్టణంలోని మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఉచిత యునాని మెడికల్ క్యాంప్ ను అంజుమన్ కమిటీ అధ్యక్షులు రహీం జాని తో కలిసి తాండ్ర సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యునాని ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న మాజీ సైనికులకు తమ వంతు సహకారాన్ని అందించిన బాపట్ల అంజుమాన్ కమిటీ అధ్యక్షులు రహీం జానీ అంజుమాన్ కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికులు సమాజ సేవలో కూడా చురుగ్గా పాల్గొనటమే కాకుండా ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తూ, ప్రజలను చైతన్య పరచటం లో కూడా తమ వంతు పాత్ర పోషించడం హర్షణీయన్నారు. బాపట్లలో ఉచిత యునాని వైద్య శిబిరానికి సహకరించి, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించటమే కాకుండా మందులు సైతం ఉచితంగా అందజేసిన మష్రికి యునాని వైద్యశాల డైరెక్టర్ డాక్టర్ సాదియా ఫాతిమా కి వారి బృందానికి ప్రత్యేక మైన ధన్యవాదాలు తెలిపారు. మాజీ సైనికులు అందరూ కలిసి డాక్టర్ సాదియా ఫాతిమా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ జిలానీ, బాపట్ల ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, కోశాధికారి పువ్వాడ యల్ల మంద, జాయింట్ సెక్రటరీ అశోధి రామ కృష్ణ రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు షేక్ అల్లావుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, నిజాముద్దీన్, రుక్మధర రావు, షేక్ కరీముల్లా, అబ్దుల్ రజాక్, డి వెంకటేశ్వర్లు, కే ఆంజనేయులు , మేకా ఏడు కొండలరావు, పసుపులేటి ప్రసాద్, బసివి రెడ్డి, ఊరీడ నాగరాజు, అజీమ్ బాబు, ఖాదర్ బెగ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పేదలకు రేషన్ పంపిణీ చేసిన ఐఎఫ్‌సి ఫౌండేషన్




**కందుకూరు,డిసెంబర్ 8 (నవభూమి)** కందుకూరులో కుల, మతలకతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలు అయిన వితంతవులకు ఇంటికి సరిపడ నిత్యావసర సరుకులు ఈ రోజు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ,ప్రతి ఒక్కరు పేదవారికోసం సామాజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించే దిశగా ఫౌండేషన్ అడుగులు వేస్తుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సాజిద్, ట్రెజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షమ్ షుద్దిన్,శేఖర్ పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకకు హాజరైన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 08,(నవభూమి):** నందవరం మండలం ముగతి గ్రామంలో మాజీ ఎంపీటీసీ గిర్ని ఆంజినయ్య మానవడు వివాహానికి ముఖ్యఅతిగా ఎమ్మిగనూరు,ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టీడీపి ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, గౌరెల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి,ముగతి టీడీపీ నాయకులు,కాపు వీరారెడ్డి,మాజీ సర్పంచ్ బాలరాజు,తుకసిరామ్,వల్లి, గుగ్గిరి నరసింహులు,గిరిదర్,నరసరెడ్డి,అక్బర్ బాషా, దేవదాసు, నరసన్న,ధనుజయ్, శ్రీను,మంత్రికి రాజు,రంగన్న,అర్జున్, సోమేష్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లివారి పెళ్ళికి వెళ్ళిన ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, నవభూమి:**కొత్తపేట నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకుఎమ్మెల్యే సత్యానందరావు హాజరయ్యారు. అలాగే కాపు కళ్యాణ మండపంలో పల్లివారి పెళ్ళికి వెళ్ళి వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమలలో మండల నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




### వాల్మీకి బోయ సామాజికవర్గాన్ని

# ఎస్టీ జాబితాలో చేర్చాలి

- డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిశ్వజిత్ ,అడిషనల్ ఆర్.జి.ఐ సునీల్ కుమార్‌కు
- విన్నవించిన అనంతపురంఎంపీ అంబికాలక్ష్మీనారాయణ




**అనంతపురం బ్యూరో డిసెంబర్ 08 : నవభూమి** వాల్మీకి బోయ సామాజికవర్గాన్ని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిశ్వజిత్, అడిషనల్ ఆర్.జి.ఐ సునీల్ కుమార్ లను తెలంగాణ మాజీ మంత్రి , ఎంపీ ఈటెల రాజేందర్ తో పాటు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కలసి ఆర్ జి ఐ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి బోయ సామాజికవర్గానికి సంబంధించి చాలా కాలంగా నలుగుతున్న సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నామని, కూటమి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విస్తృతంగా ప్రయత్నాలు చేసినప్పటికీ, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) కేంద్ర జాబితాలో చేర్చడంలో జాప్యం కారణంగా ఈ సంఘం గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటూనే ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని షెడ్యూల్డ్ ప్రాంతాలలో మాత్రమే వాల్మీకి సామాజికవర్గం షెడ్యూల్డ్ తెగలుగా గుర్తింపు పొందిందని, వాల్మీకి/బోయ సామాజికవర్గం యొక్క విస్తృత సామాజిక - ఆర్థిక వెనుకబాటుతనాన్ని గుర్తించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వారిని ఎస్ టి కేటగిరీలో చేర్చాలని సిఫార్సు చేస్తూ డిసెంబర్ 2, 2017న అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక తీర్మానాన్ని శాసనసభ లో ప్రవేశపెట్టి ఆమోదించిందన్నారు. ఈ తీర్మానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ యొక్క నివేదిక ఫలితాల ఆధారంగా రూపొందించబడిందని మరియు సత్యపాల్ కమిటీ నిర్వహించిన ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనంలో తేలిందని, ఈ అధ్యయనాలు వాల్మీకి/బోయ వర్గాల వెనుకబాటుతనాన్ని స్పష్టంగా నిర్ధారించాయని మరియు లోకూర్ కమిటీ గుర్తించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయన్నారు. స్థాపించబడిన పద్ధతులను అనుసరించి, వ్యాఖ్యల కోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా ఆర్ జి ఐ కి ఈ ప్రతిపాదన సూచించబడిందని, ఆర్ జి ఐ మే 10, 2018 నాటి ప్రతిస్పందనలో, ప్రతిపాదనపై మరింత వివరణ కోసం కోరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెప్టెంబరు 5, 2018న %=+×% కోరిన అదనపు వివరాలను తక్షణమే అందించిందని, సంఘం యొక్క కేసును మరింత ఎథ్నోగ్రాఫిక్ సాక్ష్యం మరియు సమర్థనతో బలపరిచిందని, అయితే, ఈ ప్రతిపాదన భారత ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని, వాల్మీకి/బోయ సమాజాన్ని అనిశ్చితి , నిరంతర లేమిలో ఉంచిందన్నారు. విషయం యొక్క సంక్లిష్టత, సున్నితత్వం దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి చురుకైన మద్దతు మరియు సదుపాయంతో ఆర్ జి ఐ వాల్మీకి/బోయ సమాజంపై సమగ్ర అధ్యయనాన్ని చేపట్టాలని తానుప్రతిపాదిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ జి ఐ కి అవసరమైన అన్ని సహాయాన్ని అందించడానికి, అట్టడుగు వర్గాలకు సరైన గుర్తింపు , ఉద్ధరణను నిర్ధారించడానికి పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. త్వరతిగతిన కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొనుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

### యూనివర్సిటీ క్రీడల్లో సత్తా చాటిన

# పిఆర్‌ఆర్ కళాశాల విద్యార్థులు

- ఆరు మెడల్స్ , అథ్లెటిక్ మెన్ ఛాంపియన్షిప్ సాధించిన విద్యార్థి
- అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ నందు ఉన్నటువంటి పిఆర్‌ఆర్ ఎంబీ

**అనంతపురం డిసెంబర్ 08 నవభూమి** ఏ కళాశాల విద్యార్థులు ఎస్కేయూ నిర్వహించినటువంటి క్రీడలలో పాల్గొని చరిత్ర సృష్టించడం జరిగినది. పి ఆర్ ఆర్ ఎం బి ఏ సెకండియర్ చదువుతున్న జై సాయి సుభాష్ రెండు గోల్డ్ మెడల్స్ రెండు సిల్వర్ మెడల్స్ ను ఒక బ్రోంజ్ ఏకంగా ఐదు మెడల్స్, అథ్లెటిక్ ఛాంపియన్షిప్ సాధించడం జరిగినది. . అదేవిధంగా ఇదే కళాశాలకు చెందినటువంటి మొదటి సంవత్సరం విద్యార్థిని త్రివేణి క్రీడలలో పాల్గొని జవిలిన్ బ్రోంజ్ మెడల్ సాధించింది. . ఈ సందర్భంగా పిఆర్‌ఆర్ ఎంబీఏ కళాశాల యాజమాన్యం పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, క్యాంపస్ ఇంచార్జ్ సంతోష్ రెడ్డి విద్యార్థులను అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా చాలా అవసరం అని క్రీడారంగం వైపు ప్రతిభ కలిగిన వంటి విద్యార్థులకు ఎల్లప్పుడూ వెనువెంట ఉంటామని క్రీడారంగంలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు ప్రభుత్వ రంగాలలో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగం పొందే అవకాశం కూడా ఉంటుందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు చాలా అవసరం అని మహోన్నత స్థాయి కూడా క్రీడలు ఒక వ్యక్తిని తీసుకుపోయే కలిగే సత్తా ఉంది అని విద్యను ఒకవైపు క్రీడను మరో వైపు రెండు కళ్ళులా విద్యార్థులు చూసుకోవాలని, మెడల్స్ సాధించినటువంటి విద్యార్థిని విద్యార్థులకు మరెన్నో విజయాలు సాధించాలని పిలుపునివ్వడం జరిగినది.



# పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం

**ఆదివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు**

**ఆలయ మర్యాదలతో స్వాగతం... వేదమంత్రాలతో ఆశీర్వచనాలు**



**అనంతపురం డిసెంబర్ 08 నవభూమి** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలసి పంపనూరు వెళ్లగా.. అక్కడ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలంతా బాగుండాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబుకి రాష్ట్రాన్ని మరింత సమర్థవంతంగా నడిపించే శక్తినివ్వాలని పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణంలో చాలా సేపు గడిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి దంపతులను ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎంతో మహిమ గల పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారిని దర్శించుకోవం ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందన్నారు.

# టీడీపీ యువ కార్యకర్త ముషీర్ మృతిపై ఎమ్మెల్యే దగ్గుపాటి సంతాపం

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన ముషీర్ ఆదివారం మృతి**

**అనంతపురం డిసెంబర్ 08 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ కార్యకర్త ముషీర్ మృతి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం కాలువపల్లి ప్రధాన రహదారి ద్విచక్ర వాహన ప్రమాదంలో యువ కార్యకర్త ముషీర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముషీర్ మృతిపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఇలా చిన్న వయసులోనే ముషీర్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్థానిక కార్పొరేటర్ హరిత. టిడిపి యువ నాయకులు అశోక్, శ్రీధర్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహ తదితరులు ముషీర్ పార్థివ దేహానికి నివాళు లర్పించారు. అంత్యక్రియ నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్ లో ముషీర్ కుటుంబానికి అండగా ఉంటమని నాయకులు ధైర్యం చెప్పారు..



## ఏలూరు పోలీస్ కార్యాలయంలో

# రిటైర్డ్ పోలీసుల ఆత్మీయ కలయిక







**దెందులూరు డిసెంబర్ 8 నవభూమి** ఏలూరు జిల్లా ఏలూరు రిటైర్డ్ పోలీస్ సంఘం ఆఫీసులో రిటైర్డ్ పోలీసులు సంఘం నాయకులు కలిసి ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. రిటైర్డ్ పోలీసులు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని విధుల్లో వారు చేసిన సాహసాలను గుర్తు చేసుకుని ఆత్మీయ కలక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏలూరు జిల్లా రిటైర్డ్ ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్య చంద్ర రావు సమక్షంలో రిటైర్డ్ అడిషనల్ పోలీస్ ఎస్.పి విజయ రావు . రిటైర్డ్ ఎస్సై దాశరథి . రిటైర్డ్ ఏ ఆర్ ఎస్ ఐ పేరాబత్తుల రాంబాబు సమక్షంలో రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ కలయిక కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆఫీసర్స్ కలిసిన సందర్భంగా ఆనందాన్ని అందరూ వ్యక్తం చేశారు .ఈ కలయిక చాలా చాలా శుభ పరిణామం అని పలువు రిటైర్డ్ పోలీసు అధికారులు అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆఫీసర్స్ కి ఈ కలయిక వచ్చిన రిటైర్ అధికారులు అందరూ పేరుపేరునా కృతజ్ఞతలుచెప్పారు ఈ కార్యక్రమంలో భాగంగా దెందులూరు అందరివాడిగా పేరుపొందిన ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు టౌన్ ప్రెసిడెంట్ కాకర్ల శ్రీను పాల్గొని మాట్లాడారు. పోలీసు రుత్తి చాలా కఠినమైనదని నీతి నిజాయితీలతో ప్రజలకు సేవ చేసి విధులు నిర్వహించి ఎంతోమందికి మంచి భవిష్యత్తును అందించిన రిటైర్డ్ పోలీసుల సేవలు ప్రజలు మరువలేరని కాకర్ల శ్రీను అన్నారు. రిటైర్డ్ పోలీసులతో కలిసి ఆత్మీయ కలకలో తాను కూడా కలవడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ గౌరవం బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు బడుగు బలహీన వర్గాలకు దక్కిన గౌరవంగా నేను భావిస్తున్నానని ఏ ఊరిలో అయినా పగలు రాత్రి వాళ్ళ భార్య పిల్లలకు దూరంగా కష్టపడుతున్న ప్రతి కుటుంబానికి రక్షణగా ఉండేది ఒక పోలీసు వ్యవస్థ మాత్రమే ఈ సందర్భంగా దేశ ప్రజల తరఫున పోలీస్ డిపార్ట్మెంట్ కి వాళ్ళ భార్య పిల్లలకు దేశ ప్రజల అందరి తరపున పేరుపేరునా కృతజ్ఞతలు చెబుతున్నా అని కాకర్ల శ్రీను అన్నారు ఈ సందర్భంగా కాకర్ల శ్రీనును పలు రిటైర్ పోలీస్ అధికారులు ఘనంగా సన్మానించారు

## టిడిపి నాయకులు అక్రమంగా

# దాడులకు కుట్ర పన్నుతున్నారు

- ప్రశాంతంగా ఉన్న ప్రాంతాల్లో సమస్యలు సృష్టించాలని,ఇది ఒక విషపూరిత పన్నాగం
- మాజీ ఎమ్మెల్యే, దెందులూరు నియోజకవర్గం గ్రామస్తులను ◆ కొఠారు అబ్బయ్య చౌదరి
- వారి చెరువుల విషయంలో బెదిరించి మా ఇంటికి పంపించారు



**దెందులూరు డిసెంబర్ 8 నవభూమి** గత రెండు రోజులుగా తన ఇంటి ముందు కూటమి నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలు మరియు అక్రమ ఆందోళనకు, దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ఘాటుగా స్పందించారు. కొల్లేరు ప్రాంతంలో గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధి సంక్షేమం అందించానని, ఆయన చెబుతూ, ప్రస్తుత ఎమ్మెల్యే చింతమనేని చేస్తున్న కుట్ర రాజకీయాల్లో భాగంగా, గ్రామస్తులను వారి చెరువులను పట్టుకోనియకుండా అడ్డంకులు సృష్టిస్తూ, లీజు విషయంలో భయపెట్టడమే కాకుండా, వారిని ప్రత్యేకంగా పిలిపించి, నాపై ఆసత్య ఆరోపణలను చేయడంతో పాటు అక్రమ ఆందోళన చేయాలని బెదిరించినట్లు తనకు సమాచారం ఉందని పేర్కొన్నారు. 2014 %-% 19 లో కూడా గ్రామస్తులను బెదిరించి కొల్లేరు ప్రాంతంలోని అనేక గ్రామాల్లో చేపల లీజుల విషయంలో చాలా అరాచకాలు చేసిన చరిత్ర ఉన్న చింతమనేని, మళ్ళీ దౌర్జన్యాలు, దొంగ కేసులు పెట్టడం వంటి వేధింపులను మొదలెడతారని భయపడి, కొందరు ఇష్టం లేకున్నా కూడా ఆ ఆందోళనలో పాల్గొంటున్నట్లు, అటువంటి వారి పరిస్థితిని తాను అర్థం చేసుకుంటున్నట్లు అబ్బయ్య చౌదరి గారు చెప్పారు.కొల్లేరు గ్రామాల్లోని అక్రమాలను తాను సమర్థవంతంగా అరికట్టి, శాంతియుత పరిస్థితులను నెలకొల్పానని, ఇప్పుడు మళ్ళీ తన ఆధిపత్యం కోసం, సమస్యలను సృష్టించాలని కుట్ర పన్ని, విభజించి పాలించే ఒక పథకం ప్రకారం, ప్రస్తుత ఎమ్మెల్యే తలపెట్టిన ఈ దుర్మార్గ చర్యలను ఖండిస్తున్నట్లు అబ్బయ్య చౌదరి గారు తెలియజేశారు.కొల్లేరులో ఒక్క ఎకరం అయినా తన పేరు మీద ఉందని రుజువు చేస్తే, తాను రాజకీయాల నుండి దూరం అవుతానని, ఒక వేళ రుజువు చేయలేని పక్షంలో వారు ఏం చేస్తారో చెప్పాలని ఆయన సవాల్ చేశారుఇప్పుడు ఆందోళన చేస్తున్న శ్రీపర్రు, కోమటిలంక గ్రామాల ప్రజలకు తాను సుమారు 70 కోట్లతో సంక్షేమాభివృద్ధి అందించిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని, ఆందోళనలో పాల్గొంటున్న వారికి తాను డబ్బులు ఇవాలన్న డిమాండు సరైంది కాదని అబ్బయ్య చౌదరి గారు తెలియజేశారు. తాను డబ్బులు ఇవ్వాలని ఆరోపిస్తున్న వాళ్ళు తన దగ్గరికి వచ్చి ఎప్పుడైనా మాట్లాడవచ్చని ఆయన వివరించారు.కొత్త ప్రభుత్వం ఏర్పాడ్డాక, దెందులూరులోని టిడిపి వర్గాలు, వైసీపీ వారిపై, ఎక్కడా చూడని విధంగా భౌతిక దాడులు చేస్తూ, ఆస్తులను ధ్వంసం చేస్తూ ఎన్నో రకాల అవమానాలకు, అరాచకాలకు తెగబడుతున్నా, వైసీపీ శ్రేణులు భయపడరని, ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ వెంట నిలబడే వారిని తాము ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఇకనైనా టిడిపి నాయకులు ఇటువంటి నీచ ప్రయత్నాలు మాని, దెందులూరు నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అబ్బయ్య చౌదరి సూచించారు.

## ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటూ మధురైలో మొక్కు తీర్చుకున్న డిపిఆర్






**దెందులూరు డిసెంబర్ 8 నవభూమి** ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆరోగ్యంగా ఉండాలని ఎలాంటి విపత్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై పడకుండా చల్లగా చూడాలని తమిళనాడులోని మధురై దేవాలయాంలోని స్వామి మరియు అమ్మవారిని దెందులూరు గ్రామానికి చెందిన డ్రైవర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ధరణికోట పోతురాజు (డిపిఆర్) మొక్కు చెల్లించుకున్నారు. ఎంతోమంది అయ్యప్ప భక్తులు మాలలు వేసి 45 రోజులు పాటు దీక్ష పూర్తి చేసి అన్ని దేవాలయాలను దర్శించి ఎంతో నియమనిష్టలతో అనుకున్న సమయానికి అనుకున్నట్లు అన్ని దేవాలయాలు తిప్పుతూ తమిళనాడులోని మధురై చేరుకుని అక్కడ స్వామివారిని దర్శించుకుని అందరు బాగుండాలని దేవుని ధరణీకోట పోతురాజు (డిపిఆర్) కోరుకుని ముక్కు చెల్లించుకున్నారు

## 14న 75 ఏళ్ల ఎన్టీఆర్ సినీ విజయగాథ: వజ్రోత్సవాలు

**దెందులూరు. డిసెంబర్ 8 నవభూమి** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ గా పేరు పొందిన స్వర్గీయ నందమూరి తారక రామారావు పై వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని పోతునూరు శివారు ఉండ్రాజవరం బూత్ ఇంచార్జ్.తెలుగుదేశం పార్టీ యువ నేతలు బాయి రాంప్రసాద్. ఎర్నేటి పండు అన్నారు.విజయవాడలో విశ్వనటుడిగా పేరొందిన నందమూరితారక రామారావు సినీరంగ ప్రవేశానికి 75 ఏళ్లు. డిసెంబర్ 14న విజయవాడలో వజ్రోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహణ. సీ ఎం చంద్రబాబు నాయుడు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు,ఎన్టీఆర్ కుటుంబసభ్యులు పాల్గొంటారని ఎన్టీఆర్ తెలుగు సినీరంగానికి అందించిన విశేషసేవలను స్మరించుకుంటూ ప్రత్యేక వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు



### ఏడు మండలాల నిర్వాసితుల సమస్యలు

# పరిష్కరించాలని భారీగా సదస్సు

- ఏడు ముంపు మండలాల నిర్వాసితుల సదస్సును విజయవంతం చేయండి
- కుక్కునూరు సీపీఐ పార్టీ పిలుపు
- సర్వేల సాకుతో పరిహారం ఇవ్వని ప్రభుత్వం
- మాజీ ఎమ్మెల్యే బాలరాజుకు కరపత్రం

**కుక్కునూరు (నవభూమి)** విలేఖరి డిసెంబరు 8:- ఏడు ముంపు మండలాల పోలవరం నిర్వాసితులారా రండి.. కదిలిరండి ఈ నెల 10న వేలేరుపాడులో జరిగే నిర్వాసితుల సదస్సును విజయవంతం చేయాలని కుక్కునూరు సీపీఐ పార్టీ పిలుపు నిచ్చింది.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో సీపీఐ పార్టీ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి పాల్గొని మాట్లాడారు.ఈ నెల 10న వేలేరుపాడు మండల కేంద్రంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాల్లో నిర్వాసితుల సమస్యలపై తలపెట్టిన సదస్సుకు భారీ సంఖ్యలో 7 ముంపు మండలాల నిర్వాసితులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోతున్న నిర్వాసితులను ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు.సర్వేల సాకుతో పరిహారం ఇవ్వకుండా అటు ప్రభుత్వం ఇటు అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆయన తెలిపారు.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఈ యజ్ఞం ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా గళమెత్తాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె.లక్ష్మయ్య కురాకుల.బాబూరావు పాల్గొన్నారు.మాజీ ఎమ్మెల్యే బాలరాజుకు కరపత్రం




అందజేత : మండలంలోని దాచవరంలో ఓ ప్రవేటు కార్యక్రమానికి హాజరైన పోలవరం నియోజకర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం.బాలరాజును సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె.లక్ష్మయ్య కలసి పోలవరం నిర్వాసితుల సదస్సు కరపత్రాన్ని అందజేశారు.ఈ సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

### చల్ల చింతలపూడి హై స్కూల్

# అభివృద్ధికి దాతల సహకారం

- దాత కమ్మ చిట్టి బాబుకు ఘనసన్మానం





**దెందులూరు డిసెంబర్ 8 నవభూమి** మండలంలోని చల్ల చింతలపూడి జిల్లా పరిషత్ సాంస్కృతోన్నత పాఠశాల అభివృద్ధి సంక్షేమానికి గ్రామస్తులందరి సహాయ సహకారాలు అవసరమని చల్ల చింతలపూడి గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు. మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ నాగనబోయిన సత్యనారాయణ. చల్ల చింతపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్ అన్నారు. చల చింతలపూడి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా చల్ల చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్య కమిటీ చైర్మన్ యర్రంశెట్టి నాగరాజు . హై స్కూల్ వైస్ చైర్మన్ వేమన సుజాత. చల్ల చింతలపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ డెవలప్మెంట్ నిమిత్తం విరాళంగా లక్ష రూపాయలతో హై స్కూలుకు గేటు తదితర నిర్మాణానికి పనులకు నగదు అందిస్తున్న చల్ల చింతలపూడి శివారు పాత కమ్మవారిగూడెం గ్రామానికి చెందిన దాత కమ్మ చిట్టిబాబు ను హై స్కూల్ హెచ్ఎం తోపాటు మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు వేమన రాము గౌడ్. టిడిపి సీనియర్ నాయకులు మోదుగుమూడి రాంబాబు. మోదుగు మూడి పండు వెంకటరాజు. మోదుమూడి శ్రీనివాసరావు. యర్రంశెట్టి నాగరాజు తదితర నాయకులు ఉపాధ్యాయులతో కలిసి దాత చిట్టి బాబును ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థుల ఆధ్వర్యంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు హైస్కూల్ అభివృద్ధి సంక్షేమానికి అందరం సహకారం అందిద్దామని పిల్లలు బాగా చదువుకుని అభివృద్ధి చెందాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పుసులూరి ప్రసాద్. పుసులూరి యుగంధర్. తూంపాటి ఆంజనేయులు.



# ఘోర రోడ్డు ప్రమాదం.. మెకానిక్ మృతి

### భర్త, భార్య, అత్త మృతి

### శోక సంద్రంలో కుటుంబీకులు

### సముద్ర స్నానానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం









**మేదరమెట్ల , డిసెంబర్ 8 (నవభూమి)** మార్టూరు మండలం అన్నంబోట్ల వారి పాలెం వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీ టిప్పర్, స్కూటీ వాహనం రెండు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతులు కొరిశపాడు మండలం మేదరమెట్లకు చెందిన మస్తాన్ వలి, (30) భార్య అమిరున్ (25) అత్త షేక్ బుడెమ్మ (42) లుగా గుర్తించారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడు మేదరమెట్లలో మెకానిక్ గా పని చేస్తూ అందరిలో ఒకడిలా ఉండటంతో ఈ దురదృష్టకరవార్తతో గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మస్తాన్ వలి అందరితో కలిసి మెలిసి అన్యోన్యతగా ఉండేవాడని, మెకానిక్ గా మంచి పేరు తెచ్చుకున్నాడని వారు గుర్తు చేశారు. ఇలాంటి మంచి మనిషి మృతి చెందటం బాధాకరంగా ఉందని ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచికి మారుపేరుగా మస్తాన్ వలి ఉండేవాడని సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. అలాంటి వ్యక్తి మా మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు. అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు సర్దార్ ఖాన్ తెలియజేశారు.

# 18న అయ్యప్పరాజు గూడెంలో క్రిస్మస్ సంతోషం అనే దేవుని కార్యక్రమం

### 19న ప్రగతి పురంలో క్రిస్మస్ సంతోషం







**దెందులూరు. డిసెంబర్ 8 నవభూమి** ఎన్ని కోట్ల రూపాయల ఆస్తులు .డబ్బుఉన్నప్పటికీ మంచి మనసు. సేవా.దయాగుణం ఏసుక్రీస్తు నందు భయ భక్తులు ఆధ్యాత్మికత ఆరాధన లేకపోతే వారు నిజంగా పేదవారేనని అందుకే దేవుని ఆరాధన డిసెంబర్ 18వ తేదీన అయ్యప్పరాజు గూడెం గ్రామంలోని మాణికల పోతురాజు గారి స్థలంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రిస్మస్ ఆనందం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని యెహోవా నిస్సీ ప్రార్ధనా మందిర దైవ జనులు పాస్టర్ డి రవికుమార్ అన్నారు. 19వ తేదీన అయ్యప్ప రాజు గూడెం శివారు ప్రగతిపురం కాలనీలో కమ్యూనిటీ హాల్ సెంటర్ క్రిస్మస్ సంతోషం అనే దేవుని కార్యక్రమం నిర్వహిస్తూ న్నామాని ఈ కార్యక్రమాలకు అయ్యప్ప రాజు గూడెం గ్రామంలోని క్రిస్మస్ ఆనందం కార్యక్రమంలో వాక్యపదేశులుగా పెనుగంచిప్రోలు కు చెందిన రెవ పాస్టర్ ఎం రాజు. ప్రగతి పురం కాలనీలో జరిగే క్రిస్మస్ సంతోషం కార్యక్రమానికి వ్యాకోపదేశులుగా కామరవరపుకోట గ్రామానికి చెందిన రెవరెండ్ పాస్టర్ టి.పీ జాషువా పాల్గొంటారని తెలిపారు.మన జీవితంలో మంచి కార్యలు జరగాలంటే దేవుడి ఆరాధన లో పాల్గొనాలని కోరారు

# ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలి

### :పడాల కొండలరావు



**మాడుగుల డిసెంబర్ 8 నవభూమి** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలని భావిస్తున్న ఆలోచనను వెంటనే ఉప సంహరించుకోవాలని నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్చార్జి పడాల కొండలరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పినపుడు తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగు దేశం పార్టీ , ఇప్పుడు అదే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందున స్మార్ట్ మీటర్లు ఎలా ఏర్పాటు చేస్తారని విమర్శించారు.ఈ స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం ద్వారా వినియోగదారులకు ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.కావున స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వెంటనే ఉప సంహరించుకోవాలని ఆయన తెలిపారు.

# ఘనంగా మోద కొండమ్మకు ఘటాలు సమర్పణ



**ంమాడుగుల డిసెంబర్ 8 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో వెలసితున్న ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత మాడుగుల ఇలవేల్పు శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి భక్తులు ఆదివారం ఘటాలను సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఘటాలను భక్తులు శిరస్సు పై ధరించి , గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు.భారీ గా బాణా సంచా , బ్యాండ్ మేళం తో అమ్మవారి ఘటాలను ఊరేగించి , ఆలయానికి చేరుకొని అమ్మవారికి సమర్పించారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో వందలాది భక్తులు పాల్గొన్నారు.

# మోదమ్మ పాదాలు మందిరం నిర్మాణానికి విరాళం



**మాడుగుల డిసెంబర్ 8 నవభూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేలసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదాలు మందిరం నిర్మాణానికి విరాళాలు అందజేశారు.ఆలయ సమీపంలో పాడేరు వెళ్ళే రహదారి పక్కన శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పాదాలు మందిరం నిర్మానికి గ్రామానికి చెందిన జాజి మొగ్గల అప్పారావు సత్యవతి దంపతుల కుమారుడు జాజిమొగ్గల చిరంజీవి మీనాక్షి దంపతులు అమ్మవారి పాదాలు మందిరం నిర్మాణానికి 10 వేల రూపాయలను విరాళంగా గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు , అర్చకులు శ్రీనివాస్ , కలిమి గోపాల్ , పోతిన జగదీష్ , జొన్నపల్లి నాగరాజు , పడాల అప్పాలనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మెడికల్ కాలేజీ నిర్మాణంపై మాట్లాడకపోవడం విచారకరం



**బాపట్ల నవభూమి :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటి సారిగా బాపట్ల పర్యటన కి వచ్చినా నేపథ్యంలో నియోజకవర్గానికి భారీగా నిధులు కేటాయిస్తారని ప్రజలందరూ ఆశతో ఉన్నారని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు పేర్కొన్నారు.కానీ చంద్రబాబు నాయుడు పర్యటన ప్రజలందరిని నిరుత్సాహానికి గురిచేసిందన్నారు. బాపట్ల టౌన్ లోని బి ఎస్ పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రధానంగా నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల పనులు అర్ధాంతరంగా నిలిచి పోయాని తెలిపారు. టీడిపి అధికారం లోకి వచ్చాక మెడికల్ కళాశాల పనులు పూర్తి నిలిపి వేసారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వైద్యానికి కూడా ఉన్న ప్రక్కన ఉన్న ప్రాంతాలకి వెళ్లాల్సి వస్తుందన్నారు. నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను పూర్తి చేసి తీరప్రాంత ప్రజలకు అందుబాటులోకి తెచ్చి వేలమందికి ఉపాధి, ఉద్యోగం కల్పించాలని మెడికల్ కళాశాల పూర్తి చేసి జిల్లా ప్రజలకు అంకితం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు పాల్గొన్నారు.